భవిష్యత్‌ను తీర్చిదిద్దేది బీఆర్‌ఎస్సే..



మణుగూరు రూరల్ : ప్రచారంలో మాట్లాడుతున్న రేగా



గుండాల: పొలంలో రేగా గెలుపుకోసం ఓట్లు అభ్యర్థిస్తున్న నాయకులు

పినపాక అభ్యర్థి కాంతారావు

మణుగూరు రూరల్ : తెలంగాణ రాష్ట్ర భవిష్యత్‌ను తీర్చిదిద్దేది బీఆర్‌ఎస్సేనని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి రేగా కాంతారావు అన్నారు. గురువారం ఆయన మున్సిపాలిటీ పరిధిలో విస్తృతంగా పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆయా గ్రామాల్లోని ఆలయాల్లో రేగా కాంతారావు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పార్టీ కార్యకర్తలు, నాయకులతో కలిసి సురక్షా బస్టాండ్ నుండి టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే బీఆర్‌ఎస్‌తోనే సాధ్యమని, స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలనలో ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలన్నా, ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అమలు కావాలన్నా సీఎం కేసీఆర్‌తోనే సాధ్యమవుతుందన్నారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో పినపాక నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశానన్నారు. జరగబోయే ఎన్నికల్లో కూడా ప్రజలంతా అభివృద్ధికే పట్టం కట్టాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ కారం విజయకుమారి, జెడ్పీటీసీ పోశం నరసింహరావు, బీఆర్‌ఎస్ పినపాక నియోజకవర్గ వర్కింగ్ ప్రెసిడెంట్ బుద్దరాజు నవీన్ బాబు, బీఆర్‌ఎస్ మండల, పట్టణ అధ్యక్షులు ముత్యంబాబు, అడపా అప్పారావు, వట్టం రాంబాబు, తాళ్లపల్లి యాదగిరిగౌడ్, యువజన నాయకులు రుద్ర వెంకట్, హర్షవర్ధన్ నాయుడు, రమాదేవి, చంద్రకళ, తదితరులు పాల్గొన్నారు.

రేగా గెలుపునకు పొలాల్లో ప్రచారం...

గుండాల: రేగా కాంతారావు గెలుపును కాంక్షిస్తూ బీఆర్‌ఎస్ నాయకులు పంట పొలాల్లో ప్రచారం నిర్వహించారు. ఆళ్లపల్లి మండలంలోని ఎంపీపీ కొండ్రు మంజు భార్గవి ఆధ్వర్యంలో పార్టీ మండల నాయకులతో కలిసి గురువారం ఇప్పనపల్లి గ్రామంలో ప్రచారం నిర్వహించారు. ఆమె వెంట పీఏసీఎస్ చైర్మన్ రామయ్య, నాయకులు బాబా, హఫీజ్, ఖయ్యూం, పూనెం క్రిష్ణ, ఈసం సాంబశివరావు, అంజద్, సింగయ్య తదితరులు పాల్గొన్నారు.

90 రోజుల్లోనే ఆరు గ్యారంటీల అమలు

కాంగ్రెస్ అభ్యర్థి పొదెం వీరయ్య

దుమ్ముగూడెం : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 90 రోజుల్లోనే కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు గ్యారంటీ సంక్షేమ పథకాలను అమలు చేస్తామని భద్రాచలం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పొదెం వీరయ్య అన్నారు. గురువారం ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని నిమ్మలగూడెం ఎస్.లక్ష్మీపురం, కే.లక్ష్మీపురం, పర్ణశాల, చిన్న బండిరేవు, పెద్దనల్లబెల్లి గ్రామాల్లో ఆయన పర్యటించారు. కాంగ్రెస్ పార్టీ ఆరుగ్యారంటీలను వివరిస్తూ ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గిరిజనులకు పోడుభూమి పట్టాలిచ్చిన చరిత్ర ఒక కాంగ్రెస్ పార్టీకి మాత్రమే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే పేద ప్రజలకు న్యాయం జరిగిందని పార్టీ ఎల్లప్పుడు బడుగు, బలహీన వర్గాల ప్రజలకు అండగా ఉంటుందన్నారు. రాబోయే ఎన్నికల్లో ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరారు. అనంతరం ఇటీవల మృతిచెందిన పలు కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండలాధ్యక్షుడు లంక అబ్బులు, నాయకులు బైరెడ్డి సీతారామారావు, మాజీ ఎంపీపీ గొంది బాలయ్య, షేక్ అక్బర్, కుంజా శ్రీనివాసరావు, జువ్వాల వేమన రెడ్డి, పిలక వెంకటరమణారెడ్డి, తోటమల్ల సుధాకర్, పూజారి సూర్యచంద్రరావు, సర్పంచ్‌లు తెల్లం వరలక్ష్మి, వర్ష శివరామకృష్ణ, తోటమల్ల సంగీతరావు, తెల్లం హరికృష్ణ, మాజీ సర్పంచ్ కంగళ వెంకటేష్, కనుబుద్ది దేవా, లంక శివ, కోడి చంటి, సరియం వీర్రాజు, మట్ట నరసింహారావు, లంక సంపత్ తదితరులు పాల్గొన్నారు.

చర్ల: భద్రాచలం నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి పొదెం వీరయ్య విజయాన్ని కాంక్షిస్తూ మండలంలో ముమ్మరంగా ప్రచారాన్ని నిర్వహించారు. టీపీసీసీ సభ్యులు నల్లపు దుర్గాప్రసాద్, డీసీఎంఎల్ డైరెక్టర్ పరుచూరి రవికుమార్, జెడ్పీటీసీ ఇర్పా శాంత, మండలాధ్యక్షుడు ఆవుల విజయభాస్కర్‌రెడ్డి, నాయకులు చీమలమర్రి మురళీకృష్ణ, సుందరి సురేష్, దేవభక్తుని రామకృష్ణ, గుండేపూడి భాస్కర్ రావు, చీమకుర్తి వీరభద్రం, మేడిచర్ల వీరకుమార్, శివకుమార్, యాలం రమేష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



దుమ్ముగూడెం: మహిళకు ఈవీఎంను చూపిస్తున్న పొదెం



చర్ల: ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

క్లుప్తంగా

ఆరోపణలు సరికాదు

దమ్మపేట: మండలంలోని నాచారం గ్రామంలో బుధవారం జరిగిన రోడ్ షో కార్యక్రమంలో కాంగ్రెస్ జాతీయ నాయకురాలు రేణుకా చౌదరి, తనపై ఆధారాలు లేకుండా అవినీతి ఆరోపణలు చేయడం సరికాదని, ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. గురువారం తాటిసుబ్బన్నగూడెంలోని నివాసంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... తాను అవినీతికి పాల్పడినట్టు రుజువు చేస్తే, తన ఆస్తి మొత్తం ప్రజలకు రాసిస్తానని, లేనిపక్షంలో రేణుకా తన ఆస్తి మొత్తం ప్రజలకు ఇవ్వడానికి సిద్ధమేనా అని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

చంద్రుగొండ : మండలంలోని దామరచర్ల గ్రామంలో బీరప్పస్వామి ఆలయ నిర్మాణానికి గురువారం శాస్త్రోక్తంగా శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రధాన పురోహితులు వీవీఆర్‌కే మూర్తి ఆధ్వర్యంలో హోమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజారి విప్పర్ల వేణుశర్మ, సంగొండి రాఘవులు, కనకం మహేష్, మహిళలు పాల్గొన్నారు.

అన్నదానం

భద్రాచలంటౌన్: పట్టణంలోని జూనియర్ కళాశాల సెంటర్‌లోని శ్రీసాయిబాబా వారి మందిరంలో కార్తీకమాసం గురువారం సందర్భంగా భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పట్టణానికి చెందిన కురిచేటి పాండురగంగారావు జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ఈ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దాతలకు ఆలయ కమిటీ వారు స్వామివారి జ్ఞాపికతో పాటు ప్రసాదం అందజేశారు. ఆలయ అధ్యక్షుడు తుమ్మపల్లి సత్యనారాయణమూర్తి, ఉపాధ్యక్షుడు మాగంటి ప్రసాద్, కోశాధికారి కుంచాల రమేష్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

పెయింటింగ్ అసోసియేషన్ కార్యాలయం ప్రారంభం

మణుగూరు రూరల్ : పట్టణంలోని అంబేడ్కర్ సెంటర్‌లో పెయింటింగ్ అసోసియేషన్ మండల కార్యాలయాన్ని గురువారం అసోసియేషన్ మండలాధ్యక్షుడు చిన్నబోయిన కొమరయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో అధ్యక్ష, గౌరవాధ్యక్షుడు కొమరయ్య, ఎస్‌కె.బాషాలు మాట్లాడుతూ.. ఐక్యంగా ఉండి యూనియన్ అభివృద్ధికి సహకరించాలన్నారు. సంగయ్య, సైమద్, దేవదాసు,రాజు, హరిబాబు, రమేష్ ఉన్నారు.

కాంగ్రెస్‌తోనే అన్ని వర్గాలకు సంక్షేమం



కరకగూడెం: పాయంకు స్వాగతం పలుకుతున్న మహిళలు



అశ్వాపురం: సమావేశంలో మాట్లాడుతున్న బ్రహ్మయ్య

- పినపాక కాంగ్రెస్ అభ్యర్థి పాయం

కరకగూడెం: కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలతో అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందుతాయని ఆ పార్టీ పినపాక నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, కర్ణాటక రాష్ట్ర మాజీ మంత్రి, ఏఐసీసీ ఇంచార్జ్ ఎన్‌హెచ్ శివశంకర్ రెడ్డి, అరకు మాజీ ఎమ్మెల్యే చెట్టి గంగాధర్ స్వామి అన్నారు. ఈ మేరకు వారు గురువారం మండలంలోని పలు గ్రామాల్లో విస్తృతంగా పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మెనిఫెస్టోను ఓటర్లకు అందజేసి ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రజల్లో కాంగ్రెస్‌కు మంచి ఆదరణ వస్తోందని అధికారంలోకి రావడం ఖాయమన్నారు. కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తేనే అన్ని వర్గాలకు లబ్ది చేకూరుతుందని బీఆర్‌ఎస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని, మరోసారి సీఎం కేసీఆర్ ప్రజలను మభ్యపెట్టడానికి ప్రయత్నిస్తున్నారన్నారు. అంతేకాకుండ తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధీ రుణం తీర్చుకునేందుకు ప్రజలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. కేసీఆర్ కుటుంబ దోపిడిని అడ్డుకోవాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కర్ణాటక రాష్ట్ర చిక్బల్లాపూర్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కేఎస్ కేశవరెడ్డి, సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లోజు అయోధ్యా, నియోజకవర్గ కార్యదర్శి, పుల్లారెడ్డి, సమత్ భట్టుపల్లి సర్పంచ్ పోలేబోయిన శ్రీవాణి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, నాయకులు పాల్గొన్నారు.

పాయంను గెలిపించండి...

అశ్వాపురం: కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి పాటుపడుతుందని డీసీసీబీ డైరెక్టర్, కాంగ్రెస్ నాయకుడు తుళ్లూరి బ్రహ్మయ్య అన్నారు. మండల పరిధిలోని పలు పంచాయతీలలో కాంగ్రెస్, సీపీఐ పార్టీల నాయకుల సమావేశాల్లో ఆయన మాట్లాడారు. బీఆర్‌ఎస్ మోసపూరిత హామీలు, మాయమాటలను, నియంతపాలనను ప్రజలు నమ్మొద్దన్నారు. ఈ సమావేశాల్లో ఎంపీటీసీలు కమటం నరేష్, గాదె జయ, నెల్లిపాక పీఏసీఎస్ అధ్యక్షుడు తుక్కాని మధుసూదన్‌రెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కమటం వెంకటేశ్వరరావు, నాయకులు పాల్గొన్నారు.

ఆందోళనలో అన్నదాత..

- తుఫాను ప్రభావంతో కురుస్తున్న జల్లులు

చర్ల/ : బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి వల్ల వాతావరణంలో మార్పులు చోటు చేసుకొని కురుస్తున్న జల్లులకు రైతులు ఆందోళన చెందుతున్నారు. గురువారం ఉదయం నుంచి ఆకాశంలో మబ్బులు ఏర్పడి సాయంత్రం నుంచి జల్లులు కురవడం మొదలయ్యాయి. ఈ సందర్భంలో వరి కోతలు కోయడం ఆరంభించిన రైతులతో పాటు మిర్చి పంటలు సాగు చేసిన రైతులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. ధాన్యాన్ని కళ్లాల్లో ఆరబోస్తుండగా, కురుస్తున్న జల్లులతో ధాన్యం తడుస్తుందన్న ఆందోళనతో ధాన్యాన్ని కాపాడుకునేందుకు టార్పాలిన్ల కోసం రైతులు పరుగులు పెడుతున్నారు. చర్ల మండలంలో ముందస్తుగా వరినాట్లు వేసిన సుమారు 5 వేల ఎకరాల్లోని వరి పంటలను కోసే పనులు చేపట్టిన రైతులు కురుస్తున్న జల్లులతో ఆందోళన చెందుతూ ఆరబోసిన ధాన్యాన్ని కాపాడుకునేందుకు టార్పాలిన్లు కప్పుకుంటున్నారు.

అశ్వాపురం: మండలంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు వాతావరణం మేఘావృతమై రాత్రి అకాల వర్షంతో రైతులకు తీవ్ర నష్టం సంభవించింది. మండలంలో తుమ్మల చెరువు ఆయకట్టు కింద పదివేల ఎకరాలు కోతదశలో ఉన్నారు. పత్తి కూడా తీసే దశలో ఉన్న తరుణంలో వర్షం కురవడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు.



కల్లంలో ఆరబోసిన ధాన్యం తడవకుండా కప్పిన టార్పాలిన్లు

సత్యసాయి జయంతి

అన్నపురెడ్డిపల్లి: భగవాన్ శ్రీ సత్యసాయిబాబా జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం మండల కేంద్రంలో శ్రీసత్యసాయిభజన మండలి ఆధ్వర్యంలో సత్యసాయిబాబాకు ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా భజన మండలి సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో భజన మండలి సభ్యులు బాలయోగి, వంశీ, రమేష్, శేషు తదితరులు పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో వ్రతాలు..

అశ్వారావుపేటరూరల్: స్థానిక శ్రీ సత్యసాయి మందిరంలో గురువారం భక్తిశ్రద్ధలతో సత్యసాయి వ్రతాలను నిర్వహించారు. ముందుగా సత్యసాయిబాబా జయంతి వేడుకల్ని నిర్వహించగా, అనంతరం మహిళా భక్తులంతా కలిసి సామూహిక సత్యసాయి వ్రతాలను చేశారు. అనంతరం భక్తులకు అన్నసమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

వైద్యశిబిరం



వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

చర్ల రూరల్: మండలంలోని రాళ్లగూడెం గ్రామంలో గురువారం హోమియోపతి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పూజ వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. అనంతరం రాళ్లగూడెం పాఠశాలలోని విద్యార్థులకు డెంగీ మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ రాంప్రసాద్, ఎంఎల్‌హెచ్‌పీ శిరీష, ఏఎన్‌ఎం లక్ష్మి పాల్గొన్నారు.

మణుగూరు రూరల్: మున్సిపాలిటీ పరిధిలోని శివలింగాపురంలో మణుగూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఆధ్వర్యంలో గురువారం వైద్యశిబిరం నిర్వహించారు. వైద్యాధికారి శివకుమార్ వైద్యపరీక్షలు చేసి నివారణ మందులు పంపిణీ చేశారు. అనంతరం ఇంటింటి సర్వే చేసి ప్రజలకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. పీహెచ్‌సీలో టీహబ్ ద్వారా నిర్వహించే రక్తపరీక్షలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాంప్రసాద్, రాధ, రవి తదితరులు పాల్గొన్నారు.

ఫిట్ సెక్రటరీపై చర్య తీసుకోవాలి

మణుగూరు టౌన్: సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియాలోని కేపీయూజీ మైన్‌లో మైనింగ్ సూపర్‌వైజర్‌పై టీబీజీకేఎస్ ఫిట్ సెక్రటరీ దాడి చేయడాన్ని ఖండిస్తున్నామని వెంటనే చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ బ్రాంచి సెక్రటరీ వై.రాంగోపాల్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ... కేపీయూజీ మైన్‌లో బుధవారం పని ప్రదేశానికి వెళ్లాలని సూచించిన అధికారిపై దాడి చేయడం హేయమైన చర్య అన్నారు. టీబీజీకేఎస్ ఫిట్ సెక్రటరీపై అధికారులకు సూపర్‌వైజర్లు పలుమార్లు ఫిర్యాదు చేసినా శూన్యమన్నారు. సాటి అధికారులను సూపర్‌వైజర్లను వేధిస్తున్నాడని ఇప్పటికైనా ఉన్నతాధికారులు అతనిపై చర్యలు తీసుకోవాలని కోరారు.

గెలిపిస్తే అందుబాటులో ఉంటా..



దమ్మపేట: ప్రచారంలో జారే ఆదినారాయణ



అశ్వారావుపేటరూరల్: ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

- అశ్వారావుపేట కాంగ్రెస్ అభ్యర్థి జారే

దమ్మపేట: మండల పరిధిలోని లంకాలపల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జారే ఆదినారాయణ ఇంటింటా ప్రచారం నిర్వహించారు. గురువారం లంకాలపల్లి గ్రామంలో ప్రజల సమస్యలు తెలుసుకుంటూ, వారు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ, జారే గ్రామం అంతా పర్యటించారు. ప్రచారంలో జారే మాట్లాడుతూ... హస్తం గుర్తుకు ఓటేసి, తనను గెలిపిస్తే ప్రజలకు అందుబాటులో ఉండి, సంక్షేమ పాలనను అందిస్తానని తెలిపారు. అనంతరం పార్కలగండి గ్రామంలో అయ్యప్పల ఇరుముడి పూజా కార్యక్రమంకు హాజరై, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అయ్యప్పల నుండి ఆశీస్సులు తీసుకున్న జారే, తనను గెలిపించాలని కోరారు.

జారేను ఆశీర్వదించండి

అశ్వారావుపేటరూరల్: అసెంబ్లీ ఎన్నికల్లో అశ్వారావుపేట నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జారే ఆదినారాయణకు ఓట్లు వేసి ఆశీర్వదించాలని పార్టీ నాయకులు జూపల్లి రమేష్ అన్నారు. మండలంలోని పలు ప్రాంతాల్లో ఇంటింటికి వెళ్లి పార్టీ అధికారంలోకి రాగానే అమలు చేసే ఆరు గ్యారంటీ కార్డుల గురించి విస్తృతంగా ప్రచారం చేశారు. అలాగే స్థానిక సొసైటీ డైరెక్టర్ కె.బాబురావును పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. సొసైటీ చైర్మన్ చిన్నంశెట్టి సత్యనారాయణ, ఎంపీటీసీ మిండా హరి, నాయకులు మొగళ్లపు చెన్నకేశవ రావు, జ్యేష్ఠ సత్యనారాయణ, తుమ్మా రాంబాబు, జూపల్లి ప్రమోద్, నండ్రు రమేష్, నార్లపాటి రాములు, డాక్టర్ ఎస్‌కె.గౌస్, తగరం ముత్తయ్య తదితరులు పాల్గొన్నారు.